జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 16 | అక్టోబర్ | 2025 | పేజీలు : 6



## కాంగ్రెస్ కోసం కష్టపడ్డ వారికే పదవులు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యం
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ఏఐసీసీ అబ్జర్వర్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షుల ఎంపిక సమావేశానికి హాజరు




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక కాంగ్రెస్ పార్టీ విస్తరణకు కృషిచేసిన, కష్టపడిన వారికే పదవులు దక్కుతాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అభయమిచ్చారు. ఏఐసీసీ ఆదేశానుసారం, పిసిసి సూచనలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపిక దరఖాస్తుల

మిగతా 2 లో...

- 48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము జమ
- 8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు






## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు
# అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

### మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానా కాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు.గతంలో ఉన్న అనుభవాలను

మిగతా 2 లో...

## రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలోని రోడ్ల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** క్రొత్తగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయడంతో పాటు, ఉన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రోడ్ల నిర్వహణపై రోడ్లు, భవనాల శాఖ, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల వర్షాలకు రహదారులు చాలా చోట్ల దెబ్బతిన్నాయని అన్నారు. దెబ్బతిన్న రోడ్ల గుంతలు, చిన్న చిన్న మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.జిల్లా ప్రవేశం వద్ద నలువైపులా జిల్లాకు సంబంధించి నామ బోర్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రం ప్రవేశం వద్ద రోడ్లు దెబ్బతిని ఉన్నాయని, నగర పరిధిలోని రోడ్ల నిర్వహణ నగరపాలక సంస్థ చేపడుతుండగా,ప్రారంభం వద్ద

మిగతా 2 లో...

## చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి
- సిసిఐకి నేరుగా పత్తి విక్రయించడం ద్వారా మద్దతు ధర
- వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కర పత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు

మిగతా 2 లో...

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి...)

దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాలు సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్నిబ్యాగులు, వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేర శిక్షణ అందించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు 48 నుంచి 72 గంటలలోగా రైతుల ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లా గన్ని బ్యాగులు, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు.క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు.ధాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు.2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారా 80లక్షల మెట్రిక్ టన్నుల (40లక్షల సన్నరకం, 40లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు.సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్నరకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు.వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ★ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 5 వ్యవసాయ మార్కెట్ యార్డుల వద్ద డ్రైయర్ లను ఏర్పాటు చేయాలని, అందుబాటులో ఉన్న మ్యానువల్ ప్యాడీ క్లీనర్లను కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. టార్పాలిన్ కవర్లు ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న గ్రామ పరిపాలన అధికారులకు కొనుగోలు కేంద్రాల వద్ద విధులు కేటాయించాలని, దీనికి సంబంధించి ప్రోసిడింగ్స్ జారీ చేయాలని, గ్రామ పాలన అధికారుల ద్వారానే రిపోర్ట్ సేకరణ ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులను ముందస్తుగానే అందుబాటులో ఉంచాలని, 10 లక్షల గన్ని బ్యాగుల అదనపు కేటాయింపుల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందు బాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్,జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీమ్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి...)



కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పంటలకు సంబంధించిన మద్దతు ధరలను ప్రకటించిందని అన్నారు. ప్రతి క్వింటాల్ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389 రూపాయలతో పాటు 500 బోనస్, సాధారణ రకం ధాన్యానికి 2369, పత్తి (పొడవు గింజ) 8110, పత్తి (మధ్యస్థ గింజ) 7710 రూపాయలు, మొక్కజొన్నకు 2400 రూపాయలు, కందులకు 8 వేలు, పెసలకు 8768, వేరుశనగ కాయలకు 7263, మినుములు 7800 రూపాయలకు, పొద్దు తిరుగుడుకు 7721, సోయాబీన్ కు 5328, నువ్వులకు 9846, సజ్జలు 2775, రాగులకు 4886 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని అన్నారు.రైతులు స్థానిక మార్కెట్ యార్డులో తమ పంటను కనీస మద్దతు ధరకు విక్రయించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని,సన్న రకం ధాన్యం కు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని విక్రయించి మద్దతు ధరను రైతులు పొందాలని అన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోని పత్తి విక్రయానికి నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

సంబంధిత శాఖలు రోడ్ల నిర్వహణ చేయాలని కలెక్టర్ అన్నారు. నగర ప్రవేశం వద్ద గ్రీనరీతో సుందరీకరణ పనులు చేయాలని అన్నారు.జిల్లాలో రోడ్ల విస్తరణ, మరమ్మత్తులు, నూతన రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.అనుమతికి సమర్పించిన ప్రతిపాదనల స్థితిని తెలుసుకొని,అనుమతి పొందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రహదారి భద్రత అధికారులుగా మనపై ఉందని కలెక్టర్ అన్నారు. బైపాస్ బ్రిడ్జి వెడల్పుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అల్లిపురం,వెలుగుమట్ల తదితర ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మంజూరయిన రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ లు పవార్, తానేశ్వర్, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## 10 రోజుల వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి

- విషాదంలో కుటుంబ సభ్యులు.





**సత్తుపల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** అన్యోన్య దాంపత్యానికి ప్రతీకగా, దంపతులు ఆ గ్రామానికి ఆదర్శంగా నిలిచారు అనటానికి అతిశయోక్తి లేదు. జీవితాంతం కలిసి ఉండి, చనిపోయే ముందు తక్కువ రోజుల్లో భర్త దగ్గరికి భార్య చేరుకున్న సంఘటన మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నంద్యాల పుల్లారెడ్డి ఈనెల 3వ తారీఖున అనారోగ్యంతో మృతిచెందినారు. బుధవారం ఆయన దశదినకర్మ కోసం కుటుంబ సభ్యులు,బంధువులు ఏర్పాట్లు చేయుచున్నారు. ఈ క్రమంలో పుల్లారెడ్డి సతీమణి సత్యవతి నిద్రలోనే గుండెపోటు రావడంతో మృతిచెందినారు. భర్త చనిపోయిన పది రోజుల్లో భార్య కూడా చనిపోవడంతో ఆ కుటుంబంలో, రేజర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దాంపత్యం అంటే విడదీయలేని బంధంగా, భార్యాభర్తలు ఇద్దరూ చనిపోవడం వారి అన్యోన్యానికి ఆదర్శంగా ఉందని,గ్రామస్తులంతా బాధ వ్యక్తం చేస్తున్నారు.

## డిసిసి నూతన అధ్యక్షుల కోసం దరఖాస్తుల ఆహ్వానం ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి అక్టోబర్15(ప్రజా జ్యోతి)** ఖమ్మం జిల్లా డిసిసి నూతన అధ్యక్షుల నియామకం సందర్భంగా నియోజకవర్గంలోని సత్తుపల్లి,వేంసూర్,కల్లూరు, పెనుబల్లి,తల్లాడ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో సిద్ధారం రోడ్ లో గల ఎమ్మార్ గార్డెన్ లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్రన్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని ఎన్నో సంవత్సరాల నుండి తమ భుజ స్కందాలపై వేసుకొని పార్టీని కాపాడినారు అని, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం డిసిసి అధ్యక్షులు కోసం ఒక్కొక్కరిని పిలిచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. కష్టపడ్డవారే ఫలితాలను అనుభవించాలని, ఈ పదవులు తీసుకోవడం వలన మరింత బాధ్యత పెరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చేయూతగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్క ఇంటిలో రెండు నుంచి మూడు సంక్షేమ పథకాలు పొందినారని, కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల అభివృద్ధి సాధ్యమవు తుందని, సంక్షేమ పథకాలే ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తున్నాయని అన్నారు. ఆశావాహులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎవరికి ఇబ్బంది లేకుండా అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్,పి ఆర్ ఓ రాకేష్, సత్తుపల్లి ఇన్చార్జి చెక్కిలం రాజేశ్వర్,ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వల్ల దుర్గా ప్రసాద్,పిసిసి జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కోసం కష్టపడ్డ వారికే పదవులు



(మొదటి పేజీ తరువాయి...)

స్వీకరణకు గురువారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం, పీసీసీ అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులతో,పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు.అంతకుముందు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎన్నికలకు ముందు పని చేసిన వారిని మర్చిపోము అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలకు ముందు కలిసికట్టుగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల కృషిని ఎప్పటికీ మరువబోమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఇదే ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ముందుకెళదామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎంతో పారదర్శకంగా పదవులకు అర్హులను ఎంపిక చేస్తుందని చెప్పారు.దరఖాస్తుల స్వీకరణ డిసిసి అధ్యక్షుల ఎంపిక కోసం ఏఐసీసీ అబ్జర్వర్, ఎంపీ రఘురాం రెడ్డి సమక్షంలో పలువురు నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం మాట్లాడుతూ గతంలో ఏ పార్టీ కూడా ఇలాంటి ఎంపిక ప్రక్రియ నిర్వహించలేదని, అర్హులకు పదవులు దక్కాలని కాంగ్రెస్ తొలి అడుగు వేసిందని అన్నారు. దరఖాస్తుల ఆధారంగా జాబితాను పిసిసికి అందజేస్తామని, అనంతరం డిసిసి అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడారంలో వికసించిన సాహితీ కుసుమం ఆవుల పోతురాజు

**సత్తుపల్లి, అక్టోబర్15,(ప్రజా జ్యోతి):** పోతురాజు కథలను పుస్తకంగా ప్రచురించిన "గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్" త్వరలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ చేతుల మీదుగా ఆవిష్కరణ.ప్రతిభ ఎవరి సొంతం కాదు,పట్టుదలతో కృషిచేసి గుడిసె నుండి గూగుల్ వరకు ఎదిగిన వారు ఎందరో ఉన్నారు.గుడారంలో నివసిస్తున్నా తన ప్రతిభతో పధ్నాలుగేళ్ళకే బాల రచయితగా ఎదిగిన ఆవుల పోతురాజు బాల సాహిత్యకారునిగా మారి ఇరవై కథలు రాసాడు.ఆ కథలను పుస్తకంగా ప్రచురిస్తున్న గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు పోతురాజు నేపథ్యాన్ని,ప్రచురిస్తున్న పుస్తక వివరాలను బుధవారం విలేకరులకు తెలియచేసారు.పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన ఆవుల యాకయ్య,తిరుపతమ్మ దంపతులకు మారేష్, అంకిత, పోతురాజు ముగ్గురు సంతానం. సంచార జాతులకు చెందిన గంగిరెడ్ల సామాజిక వర్గానికి చెందిన యాకయ్య



కుటుంబం జీవనభృతి కోసం పదేళ్ళ క్రితం సత్తుపల్లి చేరుకుని గుడిపాడు రోడ్డు చివరన ఒక గుడారం వేసుకొని గంగిరెద్దులను ఆడిస్తూ సన్నాయి మేళం వాయిస్తూ జీవిస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న పోతురాజు తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడే వేమన శతకం లోని వంద పద్యాలు నేర్చుకుని అవధానం చేసాడు.ఇతనిలో కథలు రాసే నైపుణ్యం ఉందని గ్రహించిన తెలుగు భాషోపాధ్యాయిని ఎం.రమాదేవి ప్రోత్సాహంతో ఇరవై కథలు రాసాడు. ప్రధానోపాధ్యాయులు సోందు షేక్ పోతురాజుకు సహకరించారువిషయం తెలుసుకున్న గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ పుస్తక ప్రచురణ బాధ్యతను స్వీకరించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు తెలిపారు.దాతల సహకారంతో ఈ పుస్తకాన్ని ప్రచురించామనీ త్వరలోనే సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరిస్తున్నట్లు వారు తెలియచేసారు.

## త్రివేణిలో భారత క్షిపణి పితామహుడు ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక భారత క్షిపణి పితామహుడు మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరొందిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్–II అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు.కలామ్ తన పుస్తకం ఇండియా 2020లో 2020నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కలామ్ రాజకీయంగా భారత దేశం అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్నారని, తాను సుదీర్ఘ కాలం కృషి చేసి అభివృద్ధి చేసిన అణ్వాయుధ కార్యక్రమం,కాబోయే ప్రపంచ ప్రబల శక్తిగా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసే సాధనాల్లో ఒకటిగా అతను భావించారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి నివాళి అర్పించిన సిటీ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** దేశ ఖ్యాతిని విశ్వ అవనికపై నిలిపిన గొప్ప దార్శనికుడు అసాధ్యమన్న స్వప్నాన్ని సుసాధ్యముగా సాకారం చేసిన నిత్య సాధకుడు కలలు కని వాటిని నిజం చేసుకోవడానికి ,జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి, కలలే జీవితాన్ని ముందుకు నడిపిస్తాయన్న తాత్వికుడు, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిస్తూ పూలమాలతో ఘనంగా ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఫరీద్ సయ్యద్ మహమ్మద్ సయ్యద్ మురాజ్ మహమ్మద్ రబ్బాని భాయ్ మహమ్మద్ మజీద్ భాయ్ చంద్రశేఖర్ కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## యస్.బి.ఐ.టి. విద్యార్థినికి బంగారు పతకం






**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో తమ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థిని గణేష్ హోలయ బంగారు పతకం సాధించిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.హైదరాబాద్లో నిర్వహించిన పోటీలలో వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులందరిలో అద్భుత ప్రదర్శనకు గాను బంగారు పతకం అందుకుందని, వచ్చే నెలలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని హోలయను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందించారు.విద్యతో పాటు తమ కళాశాల విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. మొదటి సంవత్సరం నుండే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి,నైపుణ్యాలకు అనుగుణంగ కావలసిన పరికరాలను యాజమాన్యం తరుపున అందించి ప్రోత్సహిస్తునట్లు తెలిపారు.విద్యార్థులకు నిరంతరం కేవలం విద్య పట్లనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యమాలు వారి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాఅయిష్టాలను గ్రహించి వారిలో దాగి ఉన్న కళలను ప్రోత్సహించాలని తద్వారా భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకారులను అందించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు,డాఎ.వి.వి. శివ ప్రసాద్,డా జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పలు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** బుధవారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య ఐ.ఏ.ఎస్ శానిటేషన్ విజిట్లో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇల్లందు క్రాస్ రోడ్,బల్లెపల్లి రోడ్, జెడ్పీ సెంటర్,బోనకల్ క్రాస్ రోడ్, శ్రీనివాస నగర్ ప్రాంతాల్లో శానిటేషన్ పనులను సమీక్షించారు.బల్లెపల్లి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని సందర్శించిన కమిషనర్ గారు, భవన చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం పెయింటింగ్ ను పరిశీలించారు.తదనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పక్కన, రోడ్డు ఇరువైపులా శానిటేషన్ పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు.అలాగే బోనకల్ క్రాస్ రోడ్ శ్రీనివాస నగర్ ఫ్లైఓవర్ వద్ద శానిటేషన్ చేశారా లేదా అనేది పరిశీలించి , చెత్త కుప్పలు, పిచ్చి మొక్కలు, డిబ్రిస్ ఎక్కడా కనిపించకుండా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి ప్రాంతం శుభ్రంగా,సుందరంగా ఉండేలా అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ శానిటేషన్ ప్లాన్ ప్రకారం పనులను నిర్వహించాలి. ఎక్కడా రోడ్లపై చెత్త పేరుకుపోకుండా,ప్రతి రోజు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి," అని సూచించారు.



## ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తే జరిమానా

- మున్సిపల్ అధికారులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘింగించి ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న షాపులకు అధికారులు జరిమానాలు విధించారు.హాట్ చిప్స్ రూ 2,000 కర్రీ పాయింట్ రూ 2,000 దుర్గా వైన్స్ రూ 3,000 ప్రసాద్ వైన్స్ రూ 3,000 రోడ్డుపై డ్రైనేజీ నీరు వదిలినందుకు రూ 5,000 ఓపెన్ ప్లాట్ యజమాని రూ 3,000 మొత్తం జరిమానా మొత్తం రూ 19,000 తనిఖీ సమయంలో 10 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ స్క్రీనింగ్ శిబిరం

- ఐ ఏ పి అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక చిన్న పిల్లల్లో గుండే సంబంధిత సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయి . అందుకని ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ ఖమ్మం ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు . జననానికి సంబంధిత హృదయ సమస్యలు , హృదయ స్పందనలో తేడాలు , హృదయంలో రంధ్రాలు , శ్వాస సమస్యలు ,శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటివి పై ఉచిత 2D ఏకో కో స్క్రీనింగ్ చేయించుకోవడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు .పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు . ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి & సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ చిన్న స్వామి రెడ్డి , కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ డాక్టర్ దసన్న లింగ స్వామి , ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ అధ్యక్షులు డాక్టర్ కె. ప్రదీప్ కుమార్ , సెక్రెటరీ డాక్టర్ ఎ. భారత కుమార్ , ట్రెజరర్ డాక్టర్ సాయి భార్గవ లు పాల్గొన్నారు .



# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అక్టోబర్ 17 లోగా దరఖాస్తులు సమర్పించాలి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 17 సాయంత్రం 5.00 గంటల లోగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాలనందు దరఖాస్తులు సమరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుతో చెల్లుబాటు అయ్యే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జతచేయాలని, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు లక్షన్నర ఆదాయం, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ, విటిజి సెట్ - 2025, బిఎల్వి సెట్ - 2025 రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పరీక్ష రాయని అనాధలకు మొదట సీట్లు కేటాయించి మిగిలిన వారికి లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అభ్యర్థుల ఎంపిక అక్టోబర్ 18న ఉదయం 11.00 గంటలకు టేకులపల్లి టీజీ.ఎస్డబ్ల్యూ. ఆర్.ఎస్. జూనియర్ కళాశాల, డైట్ కళాశాల దగ్గర జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000498046 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
- కల్లూరు డివిజన్ పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసిన జిల్లా రెవెన్యూ అధికారిణి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పారదర్శకంగా ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయింపు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కల్లూరు డివిజన్ పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసి జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, డబల్ బెడ్ రూం అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.కల్లూరు డివిజన్ పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ.డి.ఎం.దుర్గాప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, జి.పి.ఓ. ప్రవీణ్,అధికారులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక త్రివేణి స్కూల్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిన్న న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా నాయా అధికార సంస్థ ఖమ్మం సెక్రెటరీ కె.వి.చంద్రశేఖర్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా న్యాయం సలహా నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని ఎవరికైనా ఆర్థిక స్తోమత లేని యెడల ఉచిత న్యాయవాదిని అందిస్తామని విద్యార్థులు ఫోన్లకు ఆకర్షితులు కావద్దని ప్రభుత్వ రంగ సంస్థలలో కానీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా మేము పనిచేస్తామని నిర్భయ చట్టం 2012 గురించి వివరించారు, విద్యార్థులు సరియైన క్రమశిక్షణలో పెరగాలని శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మైనర్లు బైకులు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అలాగే ర్యాగింగ్ కు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎండి.ముస్తాఫ, క్యాంపస్ ఇంచార్జ్ జి. వి. చార్లెస్, న్యాయవాది హరి, ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో పోషణ మాసోత్సవాలు



**తల్లాడ, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామపంచాయతీలో పోషణ మాస ఉత్సవాలు కార్యక్రమాలు సందర్భంగా పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు, ఆకుకూరలు కాయగూరలతో, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, పోషకాహారం గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం గురించి పెరటి తోట ప్రాముఖ్యత రక్తహీనత, ఆకుకూరల ప్రాముఖ్యత జంక్ ఫుడ్ వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెలియజేశారు,అక్షరభ్యాసాలు, నిర్వహించి, పోషకాహార ప్రతిజ్ఞ కూడా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి, ఐ.సి.డిఎస్. ఏ సి డి పి ఓ, సూపర్వైజర్, హై స్కూల్ హెచ్ఎం గిరిజ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకటరమణ, పల్లెదవకాన డాక్టర్,, ఆశా కార్యకర్త, గర్భిణీలు బాలింతలు, కిశోర బాలికలు, తల్లులు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలలో నియమ నిబంధనలు పాటించాలి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలనిఅడిషనల్ డీసీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు అన్నారు.బాణసంచా దుకాణాల కేటాయింపునకు బుధవారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాటరీ పద్దతిలో డ్రా తీసి ఒకొక్కరికి దుకాణాలు కేటాయించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. నిబంధనల మేరకునగరంలోని రెండు మైదానాల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు జిల్లా అధికారులు అనుమతిచ్చారని, వీటిని ఎవరు అతిక్రమించవద్దని అన్నారు. డిగ్రీ కళాశాలలో 86, పెవిలియన్ మైదానంలో 42 ఏర్పాటు చేయాలని నిర్ణయించి డ్రా తీసినట్లు తెలిపారు. మొత్తం 148 మంది దరఖాస్తుదారుల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాలు కేటాయించిన్నట్లు తెలిపారు.బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.బాణసంచా దుకాణదారులు బకెట్‌లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమం నిర్మిద్దాం...

- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం**
- **జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక బీసీలకు లో 42% రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అధ్యక్షుతన వివిధ కుల సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశాని ఉద్దెసించి నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న సమయంలో అన్ని కుల సంఘాలు ఒక వేదికగా అవ్వవలసిన అవసరం ఏర్పడిందని ఈ రాష్ట్రంలో 5% శాతం లేని వాళ్ళు 80% పదవులను అనుభవిస్తున్నారని 56% ఉన్న బీసీలకు మాత్రం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానంటే అడ్డుకుంటున్నారని భవిష్యత్ తరాల బీసీ బిడ్డల కోసం రాజ్యాంగబద్ధమైన మన హక్కులు సాధించుకోవడం కోసం అన్ని బీసీ కుల సంఘాలు ఒక్కటే ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం ఈనెల 18వ తారీకు నాడు రాష్ట్రవ్యాప్తంగా జరిగే బంద్ లో ఖమ్మం పట్టణంతోపాటుగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం 14 మంది కన్వీనర్ లను నియమించారు.కన్వీనర్లు గా నారాయణవరపు శ్రీనివాస్ మోడేపల్లి కృష్ణమాచారి బత్తినిమధు గౌడ్ పిండిప్రోలు రామమూర్తి పెళ్లూరు విజయకుమార్ బొల్లి నాగరాజు మోతుకూరి వెంకటాచారి బసటి హనుమంతరావు సిహెచ్ రమేష్ మల్సూర్ వంగల కొండలు నల్లమస సుగుణ పుల్లయ్య అనుమల సోమయ్య ప్రగటించారు వివిధ సంఘాల నాయకులు లింగనబోయిన పుల్లారావు,మసనం శివ, గాదె వెంకటరామయ్య వీరన్న రామ్మూర్తి గౌడ్ సుంకర శ్రీనివాస్ నాగరామాచారి,శివ తో పాట్టుగా పెద్ద ఎత్తున వివిధ సంఘల నాయకులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ :: డా. కె . శశీశ్రీ




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** బుధవారం మధ్యాహ్నం 1 గంటకు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని టాస్క్ ఫోర్స్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు, రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ డా. శశీశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్ డా. శశీశ్రీ ని ప్రతి వార్డుకు తీసుకెళ్లి వైద్యులు,సిబ్బంది సేవల్ని పరిశీలించారు.హాస్పిటల్ లోని వివిధ వార్డులు ,ఆపరేషన్ థియేటర్ మరియు డ్రగ్ స్టోర్స్ ను తనిఖీ చేశారు. సబ్ డ్రగ్ స్టోర్స్ లో, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ లో గల వివిధ మందుల సరఫరా విధానాన్ని, ఉపయోగాన్ని, ఈ ఔషధీ ఆన్లైన్ పోర్టల్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో వున్న రిజిస్టర్స్, రికార్డ్స్, పేషంట్ కేస్ షీట్ లను పరిశీలించారు.హాస్పిటల్ లో ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన పరికరాలు (ఫైర్ ఎస్టింగ్విషర్ ),పనితీరు,ఎక్స్పైరి డేట్స్ పరిశీలించారు, ఆసుపత్రి లోని వివిధ పరికరాల గురించి తెలుసుకున్నారు. 5 లక్షల రూపాయల పై బడిన ఆసుపత్రి పరికరాలను వార్షిక మెయింటేనెన్స్ చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు గల వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు మెరుగుపరచడంలో భాగంగా తాను ఈ ప్రభుత్వ ఆసుపత్రిని సంద్శించానని,ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన సేవలందించేందుకు కావలసిన సౌకర్యాలు, మందుల సరఫరా గురించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు.టాస్క్ ఫోర్స్ కమిటీ రాష్ట్ర సభ్యురాలు డా. శశీశ్రీ వెంట హెచ్.ఈ. ఈ.ఓ. వి.రవి కుమార్, ఎం.దుర్గ, ఎన్.హెచ్. ఎం.డి.పి.ఓ, బయో మెడికల్ ఇంజనీర్ ,ఇస్లావత్ రెడ్డి, ఫార్మసీ సూపర్వైజర్ వై.పద్మావతి మొదలైన వారున్నారు.తర్వాత పాండురంగాపురం బస్తీ దావఖానాను సంధర్శించారు.



## ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ భాగం



**కల్లూరు, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:** కల్లూరు మండలంలోని కొర్లగూడెం గ్రామంలో జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రారంభిచారు. జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బోడేపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి నుండి నెల రోజుల పాటు టీకాల కార్యక్రమం ఉంటుందని ప్రతి గ్రామంలో పాడిరైతులు తమ పశువులన్నిటికీ టీకాలు వేయించాలని,ఈ వ్యాధి అంటూ వ్యాధి అని, వ్యాధి సోకితే కాలి గిట్టలులో, నోటిలో పుండ్లు ఏర్పడి మేత తినక నీరసించిపోతాయని, వ్యాధి ముదిరితే ప్రాణాపాయం కలుగుతుంది, చూడి పశువులు ఈసకుపోతాయి, పాడిపశువులలో పాలదిగుబడి పూర్తిగా తగ్గుతుంది. పశువులలో మరణాలు రేటు తక్కువ ఉన్నప్పటికీ రైతులకు ఆర్థికంగా భారీ నష్టం కలుగుతుందని తెలిపారు.చికిత్స కంటే నివారణ మేలు అని తెలిపి గ్రామంలో 100 శాతం పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పశువైద్యదికారిని డాక్టర్ మమత, కందుకూరు పశువైద్యాధికారిని డాక్టర్ సఫియా, పశువైద్య సిబ్బంది శ్రీనివాస్ వి.యల్. ఓ, కె రామకృష్ణ యల్. యస్. ఏ, ఆమనీ వి. ఏ, సిబ్బంది నయీమ్, శ్రీను, నాగరాజు,గోపాలమిత్రులు, మరియు రైతులు మట్టా రామకృష్ణ, బిరిల్లి లక్ష్మారెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి, కాకర్ల సత్యనారాయణ రెడ్డి,మట్టా వీరయ్య తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రుపట్ల సెక్టార్ లో ఘనంగా పోషణ మాస ఉత్సవాలు



**కల్లూరు అక్టోబర్ 15 ప్రజాజ్యోతి:** కల్లూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మండల పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ నందు చంద్రుపట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చంద్రుపట్ల జడ్పీ హెచ్ ఎస్ స్కూల్ నందు సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కొరకు పిల్లలకు మంచి అలవాట్లు, ప్రీ స్కూలు కృత్యాలు,కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి లోప పోషణ లేకుండా ఎన్. ఆర్ .సి. కి రిఫర్ చేసి వైద్యుల పర్యవేక్షణతో బాలామృతం ప్లస్సు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అందరూ వినియోగించుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ రావు ,అంగన్వాడి టీచర్లుజ్యోతి , పద్మ , క్రిష్ణ వేనీ, మంగ మణి, లక్ష్మి, యశోద ఆయాలు,ఆశా వర్కర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



## వ్యవసాయ యంత్రరికరణ పథకాన్ని రైతు లందరూ సద్వినియోగం చేసుకోవాలి

- ఎర్రుపాలెం మండలం వ్యవసాయ అధికారి సాయి శివ



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** ఎర్రుపాలెం మండల పరిధిలోని రైతులందరూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఎర్రుపాలెం మండలంగాను మాన్యు వల్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ మరియు పవర్ విడర్ సబ్సిడీలో రైతులకు అందించడం జరుగుతుందనీ . దీనికి గాను ఈ నెల 17వ తేది నుండి 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందనీ ఎర్రుపాలెం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు తీసు కోనున్నట్లు సాయి శివ తెలిపారు. చిన్న సన్నకారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడుతుందని. దీనికి కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్కు రైతు యొక్క రెండు ఫోటోలతో తనను సంప్రదించాల్సిందిగా సాయి శివ కోరారు.

## కళా సాధన నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో ఘనంగా కూచిపూడి నృత్య దినోత్సవం




**మధిర, ప్రజాజ్యోతి :** మధిర పట్టణంలోని కళా సాధన నృత్య కళానికేతన్ నందు బుధవారం ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు డాన్స్ అకాడమీ నిర్వాహకులు,కొరియోగ్రాఫర్ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత కళ్యాణపు నాగరాజు ఆధ్వర్యంలో నటరాజ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళానికేతన్ విద్యార్థుల ఆధ్వర్యంలో కూచి పూడి నృత్య గురువులు మహేశ్వరి గారిని ఘనంగా సత్కరించి కేకు ను కట్ చేసి నూతన వస్త్రాలు బహూకరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు కూచిపూడి నృత్య ప్రాధాన్యత,విశిష్ఠతనుగురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కళా సాధన నృత్య కళానికేతన్ ఇంచార్జ్ సింధు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడలలో సత్తా చాటిన సిరిపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర మండల స్థాయి క్రీడలు మడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాటశాలలో బుధవారం ప్రారంభం కాగా మొదట రోజు క్రీడల్లో మహిళల సీనియర్స్ కోకో జూనియర్స్ కోకో విభాగాలలో సిరిపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతులు గెలుపొందారు. వచ్చే నెల 7 నుండి జరగ నున్న జోనల్ క్రీడలకు సిరిపురం విద్యార్థులు సీనియర్స్ ఏడుగురు జూని యర్స్ ఏడుగురు కోకో విభాగంలో సెలెక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా గెలు పొందిన విద్యార్థులను మధిర ఎంఈఓ వై ప్రభాకర్ క్రీడాల నిర్వహణ ఉపా ధ్యాయులు బుసా కోటేశ్వరరావు, పిడి చిన్ని, పిటి విజయభాస్కర్, సిరిపురం ట్రైనర్ పిటి కోటి మరియు సిరిపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపా ధ్యాయులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

## మండలం ఫోటో,వీడియో అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకారం కోయచలక ఫంక్షన్ హాల్ నందు,మండలం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు దేవర నాగరాజు,నూతన కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, ఈ సందర్భంగా మాట్లాడుతూ. రానున్న రోజుల్లో కొత్త టెక్నాలజీ,తో ఫోటోగ్రాఫర్లు మారుతున్న సాంకేతికతను, డిజిటల్ దృష్టిలో పెట్టుకొని తమ నైపుణ్యాలను నిరంతరం పెంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు మారగాని వెంకట్ , కోశాధికారి నీరుడు తిరు పతి రావు, రఘునాధపాలెం మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా ఆకుల రాంబాబు, ఖమ్మం పట్టణ అధ్యక్షులు మేఘన శీను, పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా ఖమ్మం వ్యవసాయ శాఖ మార్కెటింగ్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ ఉద్దేశించి మాట్లాడుతూ. ఒక ఫోటో తీస్తే అందులో జీవం ఉట్టిపడేలా మీ ఫోటోగ్రాఫర్ అందించగలరు. అటువంటి కళను నమ్ము కున్న మీరందరూ ఒక యూనిట్ గా కలిసికట్టుగా ఉండటం ఎంతో శుభదాయక మని ప్రశంసించారు. రఘునాథపాలెం మండలం నుండి ఏకగ్రీవంగా నూతన కమిటీ అధ్యక్షులు గా ఎన్నుకోబడిన.అధ్యక్షులు వన్నారపు సంగమయ్య, ప్రధాన కార్యదర్శి భూక్యా గణేష్, కోశాధికారి కేలోత్ రామకృష్ణ, వారితో పాటు ప్రమాణ స్వీకారంలో నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడు తున్న శివకృష్ణకు 15,500 వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం, మండల యూని యన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలర్ ల్యాబ్స్ , ఫ్లెక్సీ, ప్రింటింగ్, మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, రఘునాధపాలెం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్, కుటుంబ భరోసా ఇన్చార్జ్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, పట్టణ, మండలాల ఫొటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## మాముసూరు లో ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి** ఎర్రుపాలెం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు బుధవారం, మామునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైనవి మొదటిగా మధిర మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా, జెండాను ఆవిష్కరించి, క్రీడలను ప్రారంభించారు. మండల పరిధిలోని 14 పాఠశాలల కబడ్డీ,ఖో –ఖో,వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నారని పాఠశాలల క్రీడా కన్వీనర్ శ్యాం బాబు తెలిపారు.పాఠశాల క్రీడలప్రారంభోత్సవంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్, పీడీలు జమ లయ్య సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు, సాంబశివారెడ్డి, తేదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం కాంగ్రెస్ మీటింగ్ లో వేంసూరు నాయకులు



**వేంసూరు, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** సత్తుపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు , మండల అధ్యక్షులు ,NSUI, యూత్ కాంగ్రెస్, మ హిళా, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం.ఈరోజు సత్తుపల్లి MR గార్డెన్స్ లో జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి పాల్గొన్నారు . పార్టీ లో మొదటి నుంచి పనిచేసిన వారికే గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేంసూరు నుండి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మడుపల్లి లో ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి పాఠశాలల క్రీడలు

- క్రీడాకారులను ప్రోత్సహించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీవి, శ్రీధర్..



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో గల మడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభ మైన మధిర మండల స్థాయి ప్రభుత్వ పాఠ శాలల క్రీడలు. ఈ పాఠశాలల క్రీడా కార్య క్రమాలకు హాజరై క్రీడల్లో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీవీ ఉప కోశాధికారి శ్రీధర్ మరియు అయ్యప్ప.. ఈ సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీవి మాట్లాడుతూ క్రీడలలో విద్యార్థులు పాల్గొనడం వలన శారీరిక శారీరిక దారుఢ్యం తోపాటు మానసిక ఒత్తిడిని అధికమించవచ్చని అదేవిధంగా క్రీడల్లో రాణించి జీవితంలో ఉన్నత స్థితికి ఎదగవచ్చని ఈ సందర్భంగా విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ఆర్గనైజర్ పిడి చిన్ని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు బుసా కోటేశ్వరరావు, పిటి విజయభాస్కర్ ప్రవీణ్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సుడిదోమ బ్యాక్టీరియా ఎండు తెగుళ్ళకు సలహాలు సూచనలు....

- వరి పొలాలను పరిశీలించిన వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు. డా.సుచరిత..




**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం మరియు ఏదులాపురం గ్రామాలలో వైరా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు వరి పొలాలను బుధవారం పర్యటించారు. వరిలో సుడిదోమ, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగుళ్లను గమనించి సూచనలు తెలియజేశారు. వరి పొలంలో నీరు తీసివేయాలని, నత్రజని ఎరువులు తక్కువగా వాడాలని సూచించారు. వాటి నివారణకు రైతులు ట్రైఫ్లూ మేజోపైరిమ్ 0.485 మి . లీ, డైనోటెఫ్యూఫరాన్ 20 ఎస్.జీ 0.4 గ్రా., పై మెట్రోజైన్ 50 డబ్ల్యూ జి 0.60 గ్రా.లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, బ్యాక్టీరియా ఎండాకు తెగులుకు ప్లాంటామైసిన్ 50 గ్రాములు లేదా అగ్రి మైసిన్ 80 నుండి 100 గ్రాములు ఎకరానికి వాడాలని సూచించారు. ముత్తగూడెం గ్రామంలో రైతులకు నాణ్యమైన విత్తనం పథకం లో భాగంగా పంపిణీ చేసిన WGL-44 సిద్ది విత్తనం ఉన్న పొలాన్ని సంద ర్శించి రైతులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా కృషి విజ్ఞాన కేంద్ర ,సబ్జెక్టు మేటర్ స్పెషలిస్టులు డా.పావని, డా.చైతన్య , మండల వ్యవసాయ అధికారి జే. ఉమా నగేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులైన ఆదర్శ్ , వంశీ , రైతులు కూసు రామ్ రెడ్డి , అనుముల ప్రతాప రెడ్డి ,రఘు తదితరులు పాల్గొన్నారు.

